బీసీ బిల్లుకు సహకరించాలి



కాచిగూడ: స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, విద్య, ఉద్యోగాల్లోనూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మంత్రివర్గ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం తెలిపారు. కాచిగూడలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రిజర్వేషన్ల అమలుకు న్యాయపరమైన చిక్కులు రాకుండా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి సహకరించాలని అలాగే బీసీ కుల గణన చేపట్టడంతో పాటు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి బీసీలకు ప్రభుత్వ ఉద్యోగుల ఎంపికలో క్రీమీలేయర్ విధానాన్ని ఎత్తివేసేలా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రధాని మోదీని ఒప్పించాలని కోరారు. అఖిల పక్ష పార్టీల నాయకులు కూడా సహకరించాలని, లేకుంటే వచ్చే ఎన్నికల్లో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.

సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు



అభివాదం చేస్తున్న ఉమేశ్ కుమార్ జైతనే

కాచిగూడ: రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా పూర్తి చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి భావసార్ క్షత్రియ సమాజ్ తరపున తెలంగాణ భావసార్ క్షత్రియ రంగ్రేజ్ సమాజ్ అధ్యక్షుడు ఉమేశ్ కుమార్ జైతనే కృతజ్ఞతలు తెలిపారు. కాచిగూడలోని భావసార్ భవన్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దాదాపు శతాబ్దం తర్వాత కులగణనను చేపట్టడం సాహసోపేత నిర్ణయం అని కొనియాడారు. కార్యక్రమంలో సమాజ్ భూషణ్ కిషన్ రావు గడాలే, సమాజ్ భూషణ్ గౌరీ శంకర్ కటారే, భూషణ్ లక్ష్మీనారాయణ జోజోడే, విజయలక్ష్మీ సుత్రావే, శ్రీధర్ లోఖండే పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట: మండలపరిధిలో 25 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తహసీల్దార్ వీరాబాయితో కలిసి శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్‌ఎస్ నేతలు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



బ్యాగులు పంపిణీ చేస్తున్న బండారు విజయలక్ష్మి

ముషీరాబాద్: బండారు వైష్ణవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దత్తాత్రేయ కుమార్తె, బీజేపీ నాయకురాలు బండారు విజయలక్ష్మి జమిస్తాన్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో సుమారు165 మంది విద్యార్థులకు విద్యాసామగ్రి, వాటర్ బాటిల్స్‌ను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సాయికృష్ణయాదవ్, మాజీ అధ్యక్షుడు నరేశ్, శ్రీకాంత్, సాయిలు, కిశోర్, ఓంప్రకాశ్, దర్గా నర్సింగ్‌రావు, ఎంపీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గోల్నాకను స్వచ్ఛ డివిజన్‌గా తీర్చిదిద్దుతా



పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ లావణ్య

అంబర్‌పేట: గోల్నాకను స్వచ్ఛ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ దూసరి లావణ్య పేర్కొన్నారు. డివిజన్‌లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వీధి కుక్కల దాడిలో గాయపడిన చిన్నారికి తనవంతుగా సాయం అందించానని, మరింత చేయూతనిచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులున్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి



ఇండియన్ సొసైటీ ఆఫ్ రేడియోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో..



అవంతి కాలేజీలో ప్రసంగిస్తున్న ఓయూ సీనియర్ ప్రొఫెసర్ ప్రశాంత ఆత్మ



మాట్లాడుతున్న ప్రొఫెసర్ విష్ణుప్రియా



ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

సన్మానాలు, దుస్తుల పంపిణీ

ముషీరాబాద్, అంబర్‌పేట్ నియోజకవర్గాల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న మహిళలను సన్మానించారు. అలాగే పలుచోట్ల పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి దుస్తులు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– అంబర్‌పేట్, ముషీరాబాద్ జోన్ల బృందం



బాగ్‌అంబర్‌పేటలో కేక్ కట్‌చేస్తున్న మాజీ ఎంపీ వీహెచ్



సినీ నటుడు సుమన్‌కు జ్ఞాపికను అందజేస్తున్న గోనే సోలమన్ రాజ్, బిషప్ కె.తిమోతీ



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, భరత్‌గౌడ్



మహిళలను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకుడు అరవింద్‌కుమార్‌యాదవ్



ముషీరాబాద్ కేర్ ఆసుపత్రిలో టెన్నిస్ క్రీడాకారిణి సైనాజైశ్వాల్, కార్పొరేటర్



గెలుపొందిన కార్మిక శాఖ మహిళా ఉద్యోగులతో సిటీ జేసీఎల్ సునీత, ఏసీఎల్, ఏఎల్‌ఓ అధికారులు, సిబ్బంది



మాట్లాడుతున్న బంద్రు శోభారాణి



కవాడిగూడ ప్రభుత్వ పాఠశాలలో టీచర్లకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ జి. రచనశ్రీ



సుందరయ్యపార్కులో జరిగిన వైద్య శిబిరంలో సుచరిత రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

సీఎం రేవంత్‌వి గాలిమాటలు



బాగ్‌లింగంపల్లిలోని జనరిక్ మెడికల్ షాపును సందర్శిస్తున్న ఎంపీ కె. లక్ష్మణ్

ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: సీఎం రేవంత్‌రెడ్డి గాలి మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నాడని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ విమర్శించారు. జన్ ఔషధి దివస్‌లో భాగంగా బాగ్‌లింగంపల్లిలోని భారత వికాస్ జనరిక్ మెడికల్ షాపును శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్య ఖర్చులు భారంగా మారుతున్న తరుణంలో దేశవ్యాప్తంగా 700 జిల్లాల్లో 10 వేలకు పైగా జనరిక్ మెడికల్ షాపులను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. సీఎం ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి విస్మరించారని మండిపడ్డారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షుడు గుండగోని భరత్‌గౌడ్, కార్పొరేటర్ రవిచారి, డివిజన్ అధ్యక్షుడు గడ్డం సతీశ్, సీనియర్ నాయకులు సి పార్థసారథి, జైపాల్ రెడ్డి, కలకోట అరుణ్, గడ్డం నవీన్, జి. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టును తప్పుదారి పట్టించిన రాగి వీరాచారి

హెబ్రోన్ సంఘం ప్రతినిధులు

ముషీరాబాద్: రాగి వీరాచారి కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చి తాత్కాలిక బెయిల్ పొందారని హెబ్రోన్ సంఘ ప్రతినిధులు రాపాక వరప్రసాద రావు, తిమోతి, ప్రభాకర్‌బెరా, శాంసన్ ఆరోపించారు. ఇంతకుముందు పరారీలో ఉన్న వీరాచారి తాత్కాలిక బెయిల్ రాగానే గోల్కొండ చౌరస్తాలోని హెబ్రోన్ చర్చికి వచ్చి నానా హంగామా సృష్టించాడని పేర్కొన్నారు. 1992లో ఉమ్మడి ఖమ్మం జిల్లా అశ్వాపురం పీఎస్ పరిధిలో హెవీ వాటర్ ప్లాంట్ ఉద్యోగుల జీతాలను ఆఫీస్ బాయ్‌గా ఉన్న రాగి వీరాచారి దొంగతనం చేశారనే ఆరోపణలపై అప్పటి జిల్లా కోర్టు విచారించి 9 నెలల జైలు శిక్ష ఖరారు చేసిందని గుర్తుచేశారు. అయితే దీనిపై హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించగా సుప్రీంకోర్టు జిల్లా కోర్టు తీర్పును సమర్థిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఇటీవల జిల్లా కోర్టు శిక్ష అనుభవించాల్సిందేనని ఆదేశాలు జారీ చేయగా, కొత్తగూడెం జిల్లా పోలీసులు రాగి వీరాచారి కోసం హైదరాబాద్‌కు రాగా ఈ విషయం తెలుసుకుని పరారయ్యారని ఆరోపించారు. తాము సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయగా రాగి వీరాచారి జైలుకే వెళ్లలేదని తమ దగ్గర సర్టిఫైడ్ కాపీ కూడా ఉందని తెలిపారు. గతంలో వీరాచారి పలు కేసుల విషయాల్లో సంగారెడ్డి, హైకోర్టుకు హాజరై ఇప్పటివరకు తాను ఎక్కడా జైలు జీవితం గడపలేదని చెప్పారని, కానీ ఈ బెయిల్ కోసం మాత్రం 9 నెలల జైలుకు వెళ్లినట్లు చెప్పడం వెనుక మతలబు ఏమిటని ప్రశ్నించారు. రాగి వీరాచారి కరుడుగట్టిన నేరస్తుడి అని అతని బారి నుంచి హెబ్రోన్ చర్చిని కాపాడాలని వారు భక్తులు, ప్రజాస్వామికవాదులు, పోలీసులు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తప్పిన ప్రమాదం

కవాడిగూడ: ఇందిరాపార్కు ఎల్‌ఐసీ కార్యాలయం వద్ద శనివారం సాయంత్రం భారీ వాహనం ఢీకొని చెట్టు రోడ్డుపైనే కూలింది. అయితే ఆ సమయంలో వాహదారులు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. గాంధీనగర్ బ్రిడ్జి మీదుగా ఎల్ఐసీ కార్యాలయం సమీపం నుంచి భోలక్‌పూర్ స్క్రాబ్ వాహనాలు వెళ్తుంటాయి. ఈ క్రమంలో సాయంత్రం 4 సమయంలో ఓ భారీ స్క్రాబ్ వాహనం ఎల్ఐసీ



కార్యాలయం వద్ద ఉన్న వేప చెట్టును ఢీకొట్టడంతో రోడ్డుపై కూలిపోయింది. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

ఆకట్టుకున్న డీడీవీటీఆర్‌సీ వార్షికోత్సవం

నల్లకుంట: దుర్గాబాయి దేశ్‌ముఖ్ మానసిక వికలాంగుల వృత్తి శిక్షణ పునరావాస కేంద్రం (డీడీవీటీఆర్‌సీ) వార్షికోత్సవాన్ని ఆడిటోరియంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన రామాయణం నృత్యం ఆకట్టుకున్నది. అలాగే విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన డి. వైష్ణవికి నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ఏఎంఎస్ అధ్యక్షురాలు ఉషామరద, డీడీవీటీఆర్‌సీ చైర్‌పర్సన్ ఎస్. ఉషారెడ్డి, డీడీవీటీఆర్‌సీ కార్యదర్శి డాక్టర్ సునంద, ప్రిన్సిపాల్ ఎ. పద్మ, ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జానపద నృత్యం చేస్తున్న విద్యార్థులు



రామాయణం నృత్య రూపకంలో చిన్నారులు

బీసీలకు ఎమ్మెల్సీ స్థానం కేటాయించాలి



కాచిగూడ: బీసీలకు ఎమ్మెల్సీ స్థానం కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కోరింది. ఈమేరకు హిమాయత్‌నగర్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ.. జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలను గౌరవించి బడుగు బలహీనవర్గాలకు చెందిన బీసీ బిడ్డకు ఎమ్మెల్సీ సీటు ఇచ్చి సామాజిక న్యాయం పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్, బూర శ్రీనివాస్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల బెడదను నివారించండి



అంబర్‌పేట: బస్తీల్లో వీధి కుక్కల బెడదను నివారించాలని బీజేపీ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతంరావు కోరారు. గోల్నాక లంకబస్తీలో శుక్రవారం రాత్రి 19 నెలల చిన్నారిపై కుక్కలు దాడి చేయగా పార్టీ శ్రేణులతో కలిసి శనివారం బస్తీని సందర్శించారు. వీధి కుక్కల బెడద తీవ్రతను జీహెచ్‌ఎంసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు శ్రీధర్‌గౌడ్, సునీల్ తదితరులు ఉన్నారు.

బేడ, బుడగ జంగాల సమస్యలు పరిష్కరించాలి



కాచిగూడ: బేడ, బుడగ జంగాల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు కోరారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు మాట్లాడుతూ.. తమ కులంలో ఒకరికి ఎమ్మెల్సీ స్థానం కేటాయించాలని, ఎస్సీ ఏ గ్రూపులోని 15 కులాలను ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఎకరం స్థలంలో సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, అలాగే అన్ని జిల్లా కేంద్రాల్లో కూడా భవనాలు నిర్మించాలన్నారు. కార్యక్రమంలో సంఘం నేతలు దేవుడు, కుమార్, పత్తిభాష, జంగయ్య, భిక్షపతి, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విధానాలను తిప్పికొట్టాలి

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. వీరయ్య పిలుపునిచ్చారు. సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటిటీవ్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ..సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్‌కు కనీసవేతనం నిర్ణయించి ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మందుల ధరలు తగ్గించి, వైద్య పరికరాలపై జీఎస్‌టీ ఎత్తివేయాలని, అలాగే ప్రభుత్వ రంగ ఫార్మా కంపెనీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు చీకోటి శ్రీధర్, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, కార్యదర్శి జే వెంకటేశ్, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎ. నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ రచనశ్రీ

కవాడిగూడ: విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. కవాడిగూడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కవాడిగూడ కార్పొరేటర్ జి. రచనశ్రీతో కలిసి హాజరై వివిధ క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, మెడల్స్ ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు జి. వెంకటేశ్, నగర నాయకులు ఎంసీ మహేందర్‌బాబు, డివిజన్ అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎ. ప్రభాకర్ గంగపుత్ర, నాయకులు బొల్ల రమేశ్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్ యాదవ్, నాయకులు శ్రీహరి, మాధవి, మంజుల, స్వరూప, ప్రైమరీ స్కూల్‌హెచ్ఎం టి. పావన, మేడే దేవదాసు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

నల్లకుంట: న్యూనల్లకుంటలోని సీతారామాంజనేయ సరస్వతి ఆలయ (న్యూ రామాలయం) హుండీని దాదాపు 17 నెలల తర్వాత శనివారం లెక్కించారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కిరణ్, ఆలయ ఈవో కె. జయంతి పర్యవేక్షించారు. మొత్తం 5 హుండీల ద్వారా రూ. 7,49,370 ఆదాయం రాగా ఆలయ బ్యాంక్ ఖాతాలో జమచేశామని ఈవో తెలిపారు. ఆలయ ధర్మకర్తల చైర్మన్ జమలాపురం గోపాల్ రావు, ధర్మకర్తలు ఎన్. వెంకటేశ్వర రావు, ఎ. మధుకుమార్, వై. మురళీ మధుసూధన్, ఎ. మురళీకృష్ణ, ఆర్. ఓంప్రకాశ్, దేవాదాయ శాఖ సిబ్బందితో పాటు వాసవి భక్త మండలి బృందం సభ్యులు పాల్గొన్నారు.



ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

ముషీరాబాద్: వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ అన్నారు. భోలక్‌పూర్ డివిజన్ బీఆర్‌ఎస్ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశం డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా ముఠా జైసింహ హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ బీఆర్‌ఎస్ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. సమావేశంలో భోలక్‌పూర్ డివిజన్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి దీన్‌దయాల్‌రెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఆలీ, బీసీ సెల్ అధ్యక్షుడు ఉమాకాంత్, రాష్ట్ర నాయకులు షరీఫ్, రహీం, డివిజన్ ఉపాధ్యక్షులు శంకర్‌గౌడ్, ఆర్.శ్రీనివాస్, సీనియర్ నాయకులు మున్వర్‌చాంద్, చాంద్‌పాషా, జబ్బార్, కె.ఎం.సాయి, కల్యాణ్, ప్రవీణ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ